BHARATH SAMACHAR DIGITAL

6, సెప్టెంబర్ 2025, శనివారం

భారత్ సమాచార్

# గణేష్ నిమజ్జనం డ్యూటీలో 50 వేల మంది పోలీసులు



**భారత్ సమాచార్.నెట్, హైదరాబాద్ జిల్లా :** గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో డే అండ్ నైట్ కలిపి సుమారు 50 వేల మంది పోలీసులు విధుల్లో ఉండనున్నారు. హైదరాబాద్ నగరంలో గణపతి నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు.

ట్యాంక్ బండ్, సైబర్ టవర్స్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడితే, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయనున్నాయి. ఈ బృందాలు భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తాయి. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున గణపతి నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

**మరిన్ని కథనాలు:**

హైదరాబాద్ పోలీసుల డాగ్ స్క్వాడ్ పెంపు